సల్లంగ సూడు నాగన్నా..

జిల్లా వ్యాప్తంగా శుక్రవారం నాగుల చవితి వేడుకలను భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఆలయాల్లోని పుట్టల్లో మహిళలు పాలు పోసి మొక్కులు తీర్చుకున్నారు. పిల్లా పాపలు, పాడి పంటలు చల్లంగా ఉండేలా దీవించమని నాగదేవతను వేడుకున్నారు. పట్టణంలోని పోచమ్మతల్లి, గీతాశ్రమం, బాణాపురం, జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్, పాలకుర్తి నియోజకవర్గాల పరిధిలోని ఆలయాలు భక్తులతో పోటెత్తాయి.

– సాక్షి, నెట్‌వర్క్



జనగామ: గీతాశ్రమంలో పుట్టవద్ద పూజలు చేస్తున్న మహిళలు



జనగామ: నాగదేవతకు పూజలు చేస్తున్న మహిళలు



జనగామ: పోచమ్మ ఆలయంలో పుట్టలో పాలు పోస్తున్న భక్తులు



కొడకండ్ల: భక్తాంజనేయస్వామి ఆలయం వద్ద పూజలు చేస్తున్న మహిళలు



స్టేషన్‌ఘన్‌పూర్ : నాగమయ్య పుట్ట వద్ద భక్తులు

అభివృద్ధి చేశా.. చేయాల్సినవి ఉన్నవి



పాలకుర్తి : వావిలాలలో మాట్లాడుతున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు



రాయపర్తి: మంత్రి దయాకర్‌రావుతో ముదిరాజ్ కులస్తులు

- బీఆర్‌ఎస్ పాలకుర్తి అభ్యర్థి, మంత్రి దయాకర్‌రావు

పాలకుర్తి : నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి సంక్షేమ పనులు చేశానని.. ఇంకా చేయాల్సిన పనులు చాలా ఉన్నాయని బీఆర్‌ఎస్ పాలకుర్తి అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. శుక్రవారం వావిలాల, మల్లంపల్లి, కొండాపురం, దర్దేపల్లి, ముత్తారం, వల్మిడి, మంచుప్పుల, చెన్నూరు. విస్నూరు, విష్ణుపురి కాలనీ, తీగారం, లక్ష్మీనారాయణపురం గ్రామాల్లో ఎన్నికల ప్రచార సభ నిర్వహించారు. సభలో మంత్రి ఎర్రబెల్లితో పాటు ఆయన సతీమణి ఉషాదేవి పాల్గొని మాట్లాడారు. తాగు, వ్యవసాయానికి సాగునీరు, 24 గంటలు విద్యుత్, రోడ్లు, పాఠశాలలకు నిధులు, వల్మిడి, బమ్మెర, పాలకుర్తిలో నిధులు మంజూరు చేసి కవులు, కళాకారుల నిలయాలుగా మార్చామని తెలిపారు.

ప్రజా సమస్యలను పరిష్కరించారు

ప్రజా సమస్యలను పరిష్కరించాలని చేసిన వినతి మేరకు ఎన్నో పనులను మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు చేశారని నియోజకవర్గ బీఆర్‌ఎస్ నాయకుడు తిరుపతిరెడ్డి అన్నారు. ఎలాంటి రాజకీయ అనుభవం లేని వారికి మేము అభివృద్ధి చేస్తాం అంటే నమ్మే పరిస్థితి ఉండకూడదని అన్నారు.

మేలు జరిగే పనులను అర్థం చేసుకోవాలి

నియోజకవర్గంలో మంత్రి దయాకర్‌రావు ఎన్నో అభివృద్ధి పనులు చేశాడని ఉషాదయాకర్‌రావు అన్నారు. ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని కోరారు. ఎన్నో సమస్యలు పరిష్కరించిన దయన్నకే ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు.

ఎర్రబెల్లిని భారీ మెజార్టీతో గెలిపించాలి

తొర్రూరు రూరల్: బీఆర్‌ఎస్ పాలకుర్తి అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్‌రావును ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపించాలని రాష్ట్ర ఆర్యోశ్రీ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ సుధాకర్‌రావు కోరారు. శుక్రవారం మండలంలోని ఫత్తేపురం, కంఠాయపాలెం గ్రామాల్లో జరిగిన బీఆర్‌ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశాల్లో ఆయన పాల్గొన్నారు. సమావేశాల్లో పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు సీతారాములు, ప్రమోద్‌గౌడ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



తొర్రూరు రూరల్ : ఫత్తేపురంలో కార్యకర్తలతో మాట్లాడుతున్న డాక్టర్ సుధాకర్‌రావు

సభను విజయవంతం చేయాలి

ఈనెల 20న తొర్రూరులో నిర్వహించనున్న ముదిరాజ్‌ల ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని ఆ సంఘం రాష్ట్ర నాయకుడు డాక్టర్ కర్నకల్ భిక్షపతి, కొత్తూరు రమేష్, బికుడు రాములు పిలుపునిచ్చారు.

మంత్రి ఎర్రబెల్లికి ముదిరాజ్‌ల మద్దతు

రాయపర్తి : బీఆర్‌ఎస్ పాలకుర్తి ఎమ్మెల్యే అభ్యర్థి రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు పూర్తి మద్దతు తెలుపుతున్నట్లు మండలంలోని మైలారం గ్రామ ముదిరాజ్ కులస్తులు తెలిపారు. శుక్రవారం గ్రామానికి చెందిన ముదిరాజ్‌లు మంత్రిని కలిసినట్లు తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రంగు కుమార్‌గౌడ్, సర్పంచ్ లేతాకుల సుమతియాదవరెడ్డి, ఉపసర్పంచ్ బాధ సారయ్య, ముదిరాజ్ కులస్తులతోపాటు పెద్ద సంఖ్యలో పాల్గొని మద్దతు తెలిపారు.



పాలకుర్తి : మాట్లాడుతున్న ఎర్రబెల్లి ఉషాదేవి

ఎర్రబెల్లి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిక

దేవరుప్పుల : పాలకుర్తి ఎమ్మెల్యే బీఆర్‌ఎస్ అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్‌రావు సమక్షంలో ఏల సోమసుందర్ ఆధ్వర్యంలో దేవరుప్పులకు చెందిన ఎస్సీ ఉపకులానికి చెందిన నాగిళ్ల రాములు తదితరులతో కలిపి 30 మంది బీఆర్‌ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ ఏఎంసీ మాజీ డైరెక్టర్ జోగు సోమనర్సయ్య, పాల్గొన్నారు.

ప్రజాసేవకుడు ఎర్రబెల్లికి పట్టం కట్టండి

నిరంతరం ప్రజాసమస్యలపై స్పందించే ప్రజాసేవకుడు ఎర్రబెల్లి దయాకర్‌రావుకు మరోసారి పట్టం కట్టాలని ఓయూ జేఏసీ, బీఆర్‌ఎస్‌వీ రాష్ట్ర నాయకులు వద్దె ఎల్లన్న, వేల్పుకొండ వెంకటేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం బీఆర్‌ఎస్ పార్టీ మండల కార్యాలయంలో బీఆర్‌ఎస్‌వీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నలభై ఏళ్ల పైచిలుకు చట్ట సభల్లో ప్రాతినిధ్యం వహిస్తూ ఉమ్మడి జిల్లా అభివృద్ధికి పాటుపడిన దయన్నకు ప్రజాదరణ కొదవలేదన్నారు. కాలంచెల్లిన పార్టీల మోసపూరిత విధానాలకు పాలకుర్తి ప్రజలు మోసపోవద్దని ఆయన సూచించారు. ఈ సమావేశంలో బీఆర్‌ఎస్‌వీ, జాక్ రాష్ట్ర నాయకులు బి. సుధీర్‌కుమార్, హరినాథ్, అందె రవి, రామకృష్ణ, యాకూబ్ పాల్గొన్నారు.

మద్యం షాపులను తనిఖీ చేసిన అధికారులు

స్టేషన్‌ఘన్‌పూర్: సాధారణ ఎన్నికల నేపథ్యంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అసిస్టెంట్ కమిషనర్ ఆర్.నాగేందర్‌రావు ఆధ్వర్యంలో డివిజన్ కేంద్రంలోని మద్యం షాపులను శుక్రవారం ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆయా షాపుల్లో ఉన్న మద్యం స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు. వివిధ షాపులలో విక్రయానికి ఉంచిన మద్యాన్ని ర్యాండమ్‌గా పరీక్షించారు. అనంతరంఆయన మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ ఎన్నికల నిబంధనను విధిగా పాటించాలన్నారు. అక్రమంగా మద్యం పంపిణీ చేసినా, పరిమితికి మించి మద్యం రవాణా చేసినా శాఖాపరంగా కఠిన చర్యలు తప్పవన్నారు. ఎక్కడైనా అక్రమంగా మద్యం అమ్మకాలు, నిల్వలు ఉన్నట్లు గుర్తిస్తే ప్రజలు వెంటనే ఎక్సైజ్ వారికి సమాచారం అందిచాలని సూచించారు. అనంతరం ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్‌లో స్థానిక ఎక్సైజ్ అధికారులు, సిబ్బందితో సమీక్ష నిర్వహించి తగిన సలహాలు, సూచనలు అందించారు. కార్యక్రమంలో జనగామ అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆర్.ప్రవీణ్, అసిస్టెంట్ ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ డి.శ్రీనివాస్‌రెడ్డి, ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ టి.శ్రీనివాస్, ఎక్సైజ్ సీఐ భాస్కరరావు, ఎస్ఐ నరేష్ పాల్గొన్నారు.



వైన్‌షాపులో తనిఖీ చేస్తున్న ఎక్సైజ్ అధికారులు

అంధులకు ఆర్థికసాయం



అంధులకు ఆర్థికసాయం అందిస్తున్న బాలయేసు స్కూల్ విద్యార్థులు

దేవరుప్పుల : మండల కేంద్రంలోని బాలయేసు ఇంగ్లిష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు స్నేహ ఫౌండేషన్ అంధుల(విజయవాడ) పాఠశాలకు రూ.78,541 ఆర్థికసాయం అందించి తమ దాతృత్వాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ బ్రదర్ జేసురాజు మాట్లాడుతూ కళ్లు లేని అభాగ్యులకు విద్యార్థుల విరాళం ఇవ్వడం పట్ల అభినందించారు. విద్యార్థుల తోడ్పాటును ఆశ్రమ పాఠశాల నిర్వాహకులు సద్వినియోగం చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఖాజా, మదన్‌మోహన్, కృష్ణ, మాధవి, అనిత, పాషా తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ బూత్‌ల్లో వసతులు కల్పించాలి

బచ్చన్నపేట : మండలంలోని అన్ని గ్రామాల్లోని పోలింగ్ బూత్‌ల్లో వసతులు కల్పించాలని ఎంపీడీఓ రఘురామకృష్ణ అన్నారు. శుక్రవారం ఆయన మండలంలోని పలు గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో పోలింగ్ బూత్‌లను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ త్వరలో జరుగనున్న శాసనసభ ఎన్నికలకు అన్ని కేంద్రాలలో సీసీ కెమెరాలు ఉన్నాయా, వచ్చే ఎన్నికల అధికారులు, సిబ్బందికి వసతి ఉందా అని పరిశీలించామన్నారు. వసతుల నివేదికను పై అధికారులకు తెలియజేస్తామని తెలిపారు. ఆయన వెంట ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, కార్యదర్శులు ఉన్నారు.

మహిళలకు ప్రాధాన్యతనిచ్చిన సీఎం కేసీఆర్



లింగాలఘణపురం : ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న కడియం శ్రీహరి



జఫర్‌గఢ్: కడియం సమక్షంలో బీఆర్‌ఎస్‌లో పలువురి చేరిక

- పోచంపల్లి ఫౌండేషన్ సేవలు అభినందనీయం
- బీఆర్‌ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి

లింగాలఘణపురం: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ అనంతరం మహిళలకు అధిక ప్రాధాన్యత ఇచ్చింది సీఎం కేసీఆర్ అని బీఆర్‌ఎస్ స్టేషన్‌ఘన్‌పూర్ అభ్యర్థి కడియం శ్రీహరి అన్నారు. శుక్రవారం నెల్లుట్ల సమీపంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో మహిళల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. మండల అధ్యక్షుడు శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో కడియం మాట్లాడుతూ స్థానిక సంస్థల్లో 50 శాతం రిజర్వేషన్లతో పాటు మార్కెట్ కమిటీ చైర్మన్లలో కూడా రిజర్వేషన్లు కల్పించారన్నారు. పోచంపల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ ఇవ్వడం అభినందనీయమన్నారు.శిక్షణ పూర్తి చేసుకున్న వెయ్యి మంది మహిళలకు ఒక్కో గ్రామానికి రూ.40 లక్షలతో వర్క్‌షెడ్‌లను ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు.

మహిళల స్వయం సమృద్ధికి కృషి

మహిళల ఆర్థిక స్వయం సమృద్ధికి పోచంపల్లి ఫౌండేషన్ కృషి చేస్తోందని ఫౌండేషన్ చైర్మన్ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండలంలోని వెయ్యి మంది మహిళలకు 45 రోజుల ఉచిత కుట్టు శిక్షణ కార్యక్రమ ముగింపు సందర్భంగా శుక్రవారం నెల్లుట్ల పరిధి ఓ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఇప్పటికే ఉమ్మడి జిల్లాలో 4,500 మందికి ఉచిత కుట్టు శిక్షణ పూర్తికాగా.. 3,500 మందికి మిషన్లు పంపిణీ చేశామన్నారు. లింగాలఘణపురం మండలంలోని వెయ్యి మంది మహిళలకు ఎమ్మెల్సీ కడియం శ్రీహరి సూచన మేరకు రూ.2 కోట్లతో ఉచిత కుట్టు శిక్షణ పూర్తి చేశామని, ఎన్నికల అనంతరం మిషన్లు కూడా అందజేస్తామని చెప్పారు. వరంగల్‌లోని టెక్స్‌టైల్ పార్క్‌తో పాటు ఇతర సంస్థల్లో మహిళలకు ఉపాధి కల్పించడంతోపాటు లింగాలఘణపురంలో ఫుడ్‌ప్రాసెసింగ్ సెంటర్ ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. అపార రాజకీయ అనుభవం ఉన్న బీఆర్‌ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరిని అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

రాజకీయం అనుభవం కలిగిన వ్యక్తి కడియం

ఎంతో రాజకీయ అనుభవం కలిగిన కడియం శ్రీహరిని ఎమ్మెల్యేగా గెలిపిస్తే మరింత అభివృద్ధి సాధ్యమవుతుందని ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. వరంగల్‌లో టెక్స్‌టైల్ పార్క్ ఏర్పాటుకు ఎంతో కృషి చేశాడని, సీఎం కేసీఆర్ సహకారంతో పాటు తన ఎమ్మెల్సీ నిధులతో కూడా అభివృద్ధికి సహకరిస్తానని చెప్పారు.

సమస్యలు తెలిసిన నాయకుడు కడియం

ముగ్గురు ఆడబిడ్డల తండ్రిగా మహిళల సమస్యలు తెలిసిన నాయకుడు కడియం శ్రీహరి అని కడియం ఫౌండేషన్ చైర్మన్ కడియం కావ్య అన్నారు. ప్రజాసమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేస్తూ 30 ఏళ్ల రాజకీయ అనుభవంలో ఎంతో కృషి చేశాడన్నారు. సమావేశంలో ఎంపీపీ జయశ్రీ, జెడ్పీటీసీ వంశీధర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాసు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.

రూ. కోటితో కొమురయ్య స్మారక భవనం

మండల కేంద్రంలోని కురుమ సంఘం భవనంలో శుక్రవారం జరిగిన కురుమల ఆత్మీయ సమ్మేళనంలో కడియం శ్రీహరి పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట అమరుడు దొడ్డి కొమురయ్య స్మారకార్థం మండల కేంద్రంలో రూ.1 కోటితో స్మారక భవనాన్ని నిర్మిస్తానని, రూ.50 లక్షలతో మాణిక్యాపురంలో చుక్కా సత్తయ్య జ్ఞాపకార్థం కల్చరల్ భవనాన్ని నిర్మాస్తానని హామీ ఇచ్చారు. సమావేశంలో కురుమ సంఘం మండల అధ్యక్షుడు చంద్రమౌళి, కొమురవెల్లి దేవస్థాన మాజీ చైర్మన్ సంపత్, మండల నాయకులు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలను నమ్మితే ఆగమే

కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను నమ్మితే ఆగం కావాల్సిందేనని కడియం శ్రీహరి అన్నారు. శుక్రవారం రాత్రి కుందారం, నెల్లుట్ల గ్రామాల్లో జరిగిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా నెల్లుట్లలో బోనాలు, కోలాటాలతో కడియంకు భారీ స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఎంపీపీ జయశ్రీ, సర్పంచ్ పాల్గొన్నారు.

సభను విజయవంతం చేయాలి

ఈ నెల 20న స్టేషన్‌ఘన్‌పూర్‌లో జరిగే సీఎం కేసీఆర్ సభను విజయవంతం చేయాలని కోరుతూ శుక్రవారం మండల కేంద్రం, కడియం ఫౌండేషన్ చైర్మన్ కడియం కావ్య గడపగడపకు బొట్టు కార్యక్రమాన్ని చేపట్టారు.

తాటికొండలో విస్తృత ప్రచారం

స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని తాటికొండలో వైస్ ఎంపీపీ చల్లా సుధీర్‌రెడ్డి, సర్పంచ్ చల్లా ఉమాసుధీర్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ రాపోలు మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం విస్తృత ప్రచారం చేపట్టారు.

గెలిపించాలంటూ కుమార్తెల ప్రచారం

జఫర్‌గఢ్: కడియం శ్రీహరిని గెలిపించాలని కోరుతూ మండలంలోని ఉప్పుగల్లులో కడియం శ్రీహరి కుమార్తెలు దివ్య, రమ్య ఇంటింటా ప్రచారాన్ని శుక్రవారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటా ప్రచారాన్ని శుక్రవారం నిర్వహించారు.

కడియం సమక్షంలో పలువురి చేరిక

మండలంలోని రేగడితండా శివారు టీబీతండాకు చెందిన కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు బాలస్వామి, మోహన్, శివ, శేఖర్‌తో పాటు పలువురు కార్యకర్తలు సర్పంచ్ పార్వతి రవి ఆధ్వర్యంలో కడియం శ్రీహరి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు.

కడియం గెలుపు కోసం ఇంటింటి ప్రచారం

రఘునాథపల్లి: మండలంలోని ఖాంజీపేట శివారు పిట్టలగూడెంలో శ్రీహరి గెలుపు కోసం మండల రైతుబంధు సమితి కన్వీనర్ గొరిగె రవి, శ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు.

కడియం గెలిస్తేనే అభివృద్ధి సాధ్యం

ధర్మసాగర్: స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గంలో కడియం శ్రీహరి గెలిస్తేనే అభివృద్ధి సాధ్యమని మాజీ ఎంపీటీసీ తోట నాగరాజు అన్నారు.

బీఆర్‌ఎస్, కాంగ్రెస్‌ను నమ్మితే మోసపోతారు



జనగామలో ఇంటింటి ప్రచారం చేస్తున్న ఆరుట్ల



పార్టీలోకి యువకులను స్వాగతిస్తున్న దశమంతరెడ్డి

- మోదీ నాయకత్వంలోని బీజేపీని గెలిపించండి
- ప్రతి పథకంలో కేంద్రం వాటా
- పార్టీ జనగామ అభ్యర్థి దశమంతరెడ్డి

జనగామ: తెలంగాణలో అధికారంలో ఉన్న బీఆర్‌ఎస్, ఉమ్మడి రాష్ట్రంలో ఈ ప్రాంతాన్ని అధోగతి పాలు చేసిన కాంగ్రెస్ చెప్పే మాటలను నమ్మితే గోసపడక తప్పదని బీజేపీ జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి ఆరుట్ల దశమంతరెడ్డి అన్నారు. జనగామలోని 22, 23, 24 వార్డుల్లో శుక్రవారం ఆయన ఇంటింటి ప్రచారం చేశారు. ఆయా కాలనీల్లో పార్టీ శ్రేణులు ఆయన ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్‌ఎస్ పదేళ్ల అధికారంలో చేసింది ఏమీ లేదన్నారు. డబుల్‌బెడ్ రూం ఇళ్ల పేరిట మోసపూరిత హామీలతో ఏఒక్క గ్రామంలో కూడా సొంతింటి కలను సాకారం చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ఎన్నికల సమయంలో నిరుపేదలకు ఇచ్చిన హామీలు అమలుకు నోచు కోలేదన్నారు. టీఎస్‌పీఎస్ పేపర్ లీకేజీలతో 30 లక్షల మంది నిరుద్యోగల జీవితాలతో ఆటలాడుకున్న బీఆర్‌ఎస్‌ను ఇంటికి పంపించాలన్నారు. రాత్రింబవళ్లు లక్షల రూపాయలు ఖర్చు చేసి కష్టపడి చదువుకున్న యువత కూలీ పనికి వెళ్లే దుస్థితి దాపురించిందన్నారు. తెలంగాణలో జరిగిన ప్రతి అభివృద్ధి పనిలో కేంద్రం నుంచి వచ్చిన నిధులు ఉన్నాయన్నారు. ఆయుష్మాన్ భారత్, రైతుకు పెట్టుబడి సాయం, విద్యకు పెద్దపీట, కరోనా సమయం నుంచి నేటి వరకు రేషన్‌షాపుల ద్వారా ఉచిత బియ్యం ఇలా అనేక స్కీంలను అమలు చేస్తున్న బీజేపీని ఆదరించాలన్నారు. అరచేతిలో స్వర్గం చూపిస్తున్న గులాబీ పార్టీని మూడోసారి ఇంటికి పంపించే సమయం కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు. ప్రాజెక్టుల పేరిట కోట్లు దండుకోవడమే తప్ప, ప్రజలకు అవసరమైన కనీస సదుపాయాలు కల్పించడంలో ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలమైయిందన్నారు. బీజేపీని ఆశీర్వదించి గెలిపిస్తే, ఈ ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేస్తామన్నారు. ఈ ప్రాంత నిరుద్యోగులకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు నియోజకవర్గంలోని 8 మండలాలను అభివృద్ధి చేస్తామన్నారు. కాగా ఆయా కాలనీల్లో యువకులు, ఆయా వర్గాల ప్రజలు, పార్టీల కేడర్ బీజేపీలో చేరగా వారికి కండువా కప్పి దశమంతరెడ్డి స్వాగతించారు.

సంక్షిప్త సమాచారం

సీపీఎంను గెలిపించి రాష్ట్రాన్ని కాపాడాలి



నర్మెట/తరిగొప్పుల: సీపీఎం పార్టీని గెలిపించి రాష్ట్రాన్ని కాపాడాలని ఆ పార్టీ అభ్యర్థి మోకు కనకారెడ్డి పిలుపునిచ్చారు. నర్మెట, తరిగొప్పుల మండల కేంద్రాలతో పాటు హన్మంతాపూర్, బొమ్మకూర్, కన్నెబోయినగూడెం, వెల్దండలో తరిగొప్పుల మండలంలోని నర్సాపూర్, అబ్దుల్‌నాగారం, ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఆయన బీఆర్‌ఎస్, కాంగ్రెస్, బీజేపీలపై ధ్వజమెత్తారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలన్నారు. ప్రజలను మోసం చేస్తున్న పార్టీలకు ఈఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని ఓటర్లను కోరారు.

20 లోపు ఓటరు స్లిప్పుల పంపిణీ



రఘునాథపల్లి: మండలంలోని మాదారం, దాసన్నగూడెం, ఫతేషాపూర్, ఖిలాషాపూర్ గ్రామాల్లో శుక్రవారం తహసీల్దార్ పురం యుగేందర్ ఓటరు స్లిప్పుల పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించారు. స్లిప్పులను బీఎల్‌ఓలు ఈనెల 20లోపు ఓటర్లకు అందించాలని ఆదేశించారు. అనంతరం తహసీల్దార్ మాట్లాడుతూ మూడు రోజుల్లో ఓటర్ స్లిప్పుల పంపిణీ పూర్తి చేస్తామని పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదంలో మహిళకు తీవ్రగాయాలు

స్టేషన్ ఘన్‌పూర్: రోడ్డు దాటుతున్న మహిళను బైక్ ఢీకొట్టిన ఘటనలో మహిళకు తీవ్ర గాయాలైన సంఘటన మండలంలోని పల్లగుట్ట క్రాస్ రోడ్డు జాతీయ రహదారిపై శుక్రవారం చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. చిల్పూర్ మండలం దేశాయితండాకు చెందిన మాలోతు లీల, తన భర్తను వైద్యం కోసం వరంగల్‌లోని ఎంజీఎం ఆస్పత్రిలో చేర్పించి తిరిగి ఇంటికి వస్తున్న క్రమంలో రాత్రి పల్లగుట్ట క్రాస్ రోడ్డు వద్ద దిగింది. జాతీయ రహదారిపై రోడ్డు దాటుతుండగా హైదరాబాద్ నుంచి హనుమకొండకు వస్తున్న బైక్ వేగంగా ఢీకొట్టడంతో ఆమె తలకు తీవ్రగాయమైంది. చికిత్స నిమిత్తం ఆమెను 108 అంబులెన్స్‌లో వరంగల్‌లోని ఎంజీఎంకు తరలించారు. ఎలాంటి ఫిర్యాదు అందలేదని సీఐ రాజు తెలిపారు.

ఆర్థికసాయం

బచ్చన్నపేట : మండలంలోని కొన్నె గ్రామానికి చెందిన యాట నర్సయ్య–నర్సవ్వ దంపతుల కూతురు శిరీష వివాహానికి సర్పంచ్ వేముల వెంకట్ గౌడ్ ఆర్థికసాయాన్ని అందించారు. శుక్రవారం నూతన వధూవరులను ఆశీర్వదించి రూ. 10 వేల ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి

జఫర్‌గఢ్: స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తహసీల్దార్ ఆంజనేయులు కోరారు. మండల కేంద్రంలో విద్యార్థులు, యువకులతో కలిసి ఓటు హక్కుపై అవగాహన ర్యాలీని శుక్రవారం నిర్వహించారు. అనంతరం గాంధీ సెంటర్‌లో ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా స్వేచ్ఛగా తమ ఓటును వినియో గించుకోవాలన్నారు. దివ్యాంగులు తమ ఇంటి ముందే ఓటు హక్కును వినియోగించుకోవచ్చన్నారు.

పారిశుద్ధ్య కార్మికుడి మృతి

చిల్పూరు: మండలంలోని కృష్ణాజీగూడెంలో సీనియర్ పారిశుద్ధ్య కార్మికుడిగా పని చేస్తున్న కిన్నెర సాయిలు శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందాడు. బీఆర్‌ఎస్ స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి ఫోన్ ద్వారా కుటుంబ సభ్యులను పరామర్శించి. ఆర్థికసాయం రూ. 6వేలు పంపగా సర్పంచ్ పుట్ట అంజనీదేవి, ఎంపీటీసీ సాదు నర్సింహులు, ఉపసర్పంచ్ రవి, జక్కుల రాజయ్య కుటుంబ సభ్యులకు అందజేశారు.

Sd/- Y. CHANDRA RUSHI B.Sc., L.L.B.
Advocate & Notary, # 1-2-273, Opp. Court, Brundavan Colony, JANGAON Town & Dist. Cell: 9848430926

PUBLIC NOTICE

Under the instructions of my client M/s. Shriram Finance Limited, KAZIPET Branch, issue the following notice to general public. My client intends to grant loan to KUNCHAM KAVITHA, W/o: Kuncham Krishna resident of H.No.3-70, Dharmasagar mandal, Rampur, Warangal by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if anyone have any Claims, Charges, Mortgages, Sale Agreements, Court Attachments, Court Disputes etc. shall be informed to the address mentioned below in writing within (7) days from the date of this notice. Otherwise, later objections will not bind my client in this regards.

SCHEDULE OF THE PROPERTY

House with open place bearing GWMC H.No.57-3-106 (New) (Part), G.P.H.No.3-81/36 (Old), to an extent of 136.00 Sq.Yards (OR) 116.21 Sq.meters situated at Rampur, Kazipet mandal, Hanumakonda Dist (Previously it is in Dharmasagar mandal, Warangal Urban Dist), within the limits of Greater Warangal Municipal Corporation, within the Revenue & Registration Dist Hanumakonda & it is in the jurisdiction of the Joint Sub-Registrar, Warangal (R.O) within the boundaries as follows: (It's PTIN No.1116225361). Boundaries: East: 10'-0" wide Road, West: 15'-0" wide Road, North: H.No.57-3-106(part) of Vendor gifted to T.Sambaraju, South: House of Nandboina Neelamma.

Sd/- NALLELLA SURENDER, B.A.B.L.
Advocate, H.No.1-8-489, Haritha Residency, Balasamudram, Hanamkonda. Cell: 9849365117

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
కె. మల్లేష్ (S.R) : 9849921793 (పాలకుర్తి)
యం.డి. ఖలీల్ (S.R) : 8179719313 (జనగామ)
జి. రవియాదవ్ (A.C.O) : 9032782191